# ఉద్యోగుల గుండె చప్పుడు

# ది లీడర్

# లచ్చన్న

వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో

## ఉద్యోగులను కంటిపాపలా కాపాడుతున్న టీజీఈజేపీసీ చైర్మన్





చరిత్ర సృష్టించేవాడు మాటలు చెప్పడు... చేతల్లో చేసి చూపిస్తాడు... ఒక్కడిగానే వస్తాడు... ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలుస్తాడు... అతను చరిత్ర సృష్టించే తీరుతాడు.... సరిగ్గా ఈ పదాల్లోని ప్రతి అక్షరం నిలువెత్తు రూపం దాల్చితే అది %u+జుజీూజ% చైర్మన్ లచ్చన్నే అవుతాడు... ఎందుకంటే నాయకుడంటే అధికారాన్ని చేతుల్లోకి తీసుకునేవాడు కాదు... తనను నమ్మి.. తన వెంట నడిచిన వారి కుటుంబ బాగోగులు చూసేవాడు నిజమైన లీడర్...ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల్లో అదే చర్చ జరుగుతోంది.. తన సహచరుడు, గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేంద్ర రావు అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురై.. అతని ఆరోగ్యం ప్రమాదంలో పడిన సందర్భంలో లచ్చన్న చూపిన మానవత్వం తెలుసుకున్న సాటి ఉద్యోగులంతా సాహో లచ్చన్న... అంటూ కితాబిస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ కార్పొరేట్ హాస్పిటల్లో చేరి ఇబ్బందుల్లో ఉన్న ఉపేంద్ర రావు కుటుంబానికి అప్పటికప్పుడు తన సహచరులు జేఏసీ కో చైర్మన్ కి రామకృష్ణ టీజీటీఏ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తో కలిసి హాస్పిటల్ కి వెళ్లి ఉపేంద్ర అన్న భుజం తట్టి భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చులకోసం లక్షన్నర నగదు సాయం చేయడంతో పాటు, కార్పొరేట్ హాస్పిటల్ యాజమాన్యంతో తక్షణమే మాట్లాడి హాస్పిటల్ బిల్లులో సగానికి సగం తగ్గించే లా ఒప్పించి తనలోని నాయకత్వ లక్షణాలను మరోసారి నిరూపించుకున్నారు. ఇలా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తన తోటి ఉద్యోగి కుటుంబంలో నవ్వులు పూయించారు. తీవ్రమైన షాక్ లో ఉపేందర్ కుటుంబానికి తాను అండగా ఉన్నాననీ, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించడం అయనలోని నాయకత్వ పటిమకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. సమస్యలు వస్తే రానీ.. సవాళ్లు ఎదురైతే ఎదురవనీ... ఓటమి తలుపు తడితే తట్టనీ... నిలుద్దాం, పోరాడుదాం, గెలుద్దాం...అనే విలువైన సిద్ధాంతాన్ని పాటించే లచ్చన్న తనను నమ్మిన వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉండే ఆయన వ్యక్తిత్వానికి సాటి ఉద్యోగుల కుటుంబాలు నాలుగు తరాలపాటు జ్ఞాపకం చేసుకునేలా... ఉద్యోగుల గుండెచప్పుడులా మారిన లచ్చన్నకు రాష్ట్ర ఉద్యోగుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. అందుకే ఒక మహాకవి చెప్పినట్టుగా..'నాయకులు పుట్టుకు రారు..వాళ్లు తయారవుతారు..' అనే కొటేషన్ కు నిలువెత్తు సాక్ష్యంగా లచ్చన్న నిలిచారు. సంతోషంలోనే కాదు..కష్టాలు, కన్నీటిలోనూ తోడుగా ఉండేవాడే నిజమైన నాయకుడనిపించుకున్నారు.